తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
గురువారం
8 ఆగస్టు 2025
పేజీలు : 08




# మహేశ్వరి టవర్స్ నివాసితులకు తాగునీటి సౌకర్యం కల్పించండి

### జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ఆదేశాలు

**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** బంజారాహిల్స్ ప్రాంతం రోడ్ నెంబర్ 1లోని మహేశ్వరి టవర్స్ ప్రాంతంలో రోడ్డు కుంగిపోయిన ప్రదేశాన్ని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ పరిశీలించారు. రోడ్డు క్లోజ్ అవ్వడంతో రాకపోకలకు, తాగునీటి సరఫరాకు అంతరాయం కలిగిందని గుర్తించిన ఆమె.. మహేశ్వరి టవర్స్ నివాసితులకు తాగునీటి సౌకర్యం కల్పించాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. త్వరలోనే సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని హామీనిచ్చారు.





# నిండు కుండలా హిమాయత్ సాగర్

- హిమాయత్ సాగర్ క్రస్ట్ గేటు ఎత్తివేత
- జలాశయ పూర్తిస్థాయి నీటిమట్టం 1763.50 అడుగులు
- 1763 అడుగుల చేరడంతో అర అడుగు ఎత్తి
- రెండు అడుగుల ఎత్తు వరకు నీటిని దిగువ ప్రాంతాలకు వదిలారు
- దిగువ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు

**రాజేంద్రనగర్, ఆగస్టు 7 (జనం సాక్షి) :** గత కొన్ని రోజులుగా నిరంతర వర్షాలతో హిమాయత్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు చేరడంతో జలాశయంలోకి సుమారు 1,000 క్యూసెక్కుల నీరు ప్రవహించింది. జలాశయం పూర్తి నీటిమట్టం 1763.50 అడుగులు ఉండగా, బుధవారం నాటికి నీటిమట్టం ఈ స్థాయికి చేరడంతో అధికారులు గేట్లు తెరిచి నీటిని దిగువకు విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. గురువారం రోజంతా భారీ వర్షం కురవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. సాయంత్రం వరద ప్రవాహం కారణంగా నీటిమట్టం 1763 అడుగులకు చేరడంతో, గురువారం రాత్రి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్, జలమండలి అధికారులతో కలిసి జలాశయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, 8వ నంబర్ క్రస్ట్ గేటును అర అడుగు ఎత్తి, రెండు అడుగుల ఎత్తు వరకు గేటును పైకి లేపి నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారు. బుధవారం నుంచే జలమండలి అధికారులు, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర ఆధ్వర్యంలో లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అదే సమయంలో, క్రస్ట్ గేటులో లీకేజీ సమస్య తలెత్తడంతో, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దానిని బలోపేతం చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర, నార్సింగి మరియు గుడిమల్కాపూర్ ఏఎంసి చైర్మన్లు కోట వేణు గౌడ్, తలారి మల్లేష్ ముదిరాజ్, నేతలు కృష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాన్ని కాపాడిన హైడ్రా



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 07 (జనం సాక్షి) :** మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం, గాజుల రామారంలోని భగత్ సింగ్ నగర్‌లో ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. 2 వేల గజాలకు పైగా ఉన్న స్థలం చుట్టూ గురువారం కంచె వేసి హైడ్రా పరిరక్షించింది. ప్రభుత్వ ఆసుపత్రితో పాటు ఇతర ప్రజావసరాలకు ఉద్దేశించిన భూమి కబ్జాకు గురౌతోందని భగత్‌సింగ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి పరిరక్షణ సమితి ఫిర్యాదు మేరకు హైడ్రా పూర్తి స్థాయిలో విచారణ జరిపింది. ప్రజావసరాలకు ప్రభుత్వం కేటాయించిన భూమిగా నిర్ధారించుకుంది. 2021లోనే స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించేందకు రూ. 26.8 లక్షలు జీహెచ్ఎంసీ నిధులు మంజూరు చేసింది. కొంతమేర ప్రహరీ నిర్మాణాన్ని కూడా చేపట్టింది. పనులు పూర్తి కాకపోవడంతో కబ్జాలకు తెరదీసినట్టయ్యింది. ఇదే విషయాన్ని హైడ్రాకు ఫిర్యాదు చేయడంతో వెంటనే కబ్జాలకు తెరదించుతూ చుట్టూ కంచె వేసింది. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# బావి తరాల భవిష్యత్‌కు ఉపయోగపడే చిత్రం కలివి వనం



### దర్శకుడు రాజ్ నరేంద్ర

**చేవెళ్ల, ఆగస్టు 07 (జనంసాక్షి) :** బావి తరాల భవిష్యత్ లో ప్రకృతి వనం కు ఉపయోగపడే విదంగా కలివి వనం సినిమాను రూపొందిం చారని, ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని సినీ దర్శకుడు రాజ్ నరేంద్ర అన్నారు. చేవెళ్ల మండలం గుండాల గ్రామ వాస్తవ్యులు పోలీస్ మల్లికార్జున్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి(చందనవెల్లి) నిర్మాతలుగా ఏఆర్ ప్రొడక్షన్ లో రూపొందించిన కలివి వనం చిత్రం సాంగ్ ను గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో కేజీఆర్ గార్డెన్ చిత్రం డైరెక్టర్ దర్శకుడు రాజ్ నరేంద్ర, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారి ఆగి రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాజు నరేంద్ర మాట్లాడుతూ...మన రాష్ట్రంలో రాఘవపురానికి చెందిన దుష్కర్ల సత్యనారాయణ తన సొంత 70 ఎకరాల పట్టా భూమిని ప్రకృతి వనం కొరకు అంకితం చేసిన వ్యక్తి ఆధారంగా కలివి వనం చిత్రం చిత్రాన్ని నిర్మించామని తెలిపారు. కలివి వనం చిత్రాన్ని ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని అన్నారు. అనంతరం బిత్తిరీ సత్తి మాట్లాడుతూ... కలివివనం చిత్రం విద్యార్థులకు ఉపయోగపడే చిత్రమన్నారు. ఈ చిత్రం ప్రకృతిని ఎలా కాపాడుకోవాలో... చెట్లు కొట్టొద్దు మొక్కలు నాటాలనే లక్ష్యంతో తీయడం జరిగిందన్నారు. కలివివనం చిత్రం కుటుంబ సమేతంగా చూడాల్సిన చిత్రమన్నారు. ఈ కార్యక్రమంలో నటి నాగదుర్గ, సీనియర్ నటుడు గాంధీ, చిత్ర యూనిట్ బృందం పాల్గొన్నారు.



# ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం

### సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చు : దుద్యాల ఎస్సై యాదగిరి

**బొంరాస్ పేట, ఆగస్టు 7(జనం సాక్షి):** ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను నియంత్రించవచ్చని దుద్యాల ఎస్సై యాదగిరి అన్నారు.గురువారం దుద్యాల మండల పరిధిలోని ఆలేడు గ్రామానికి చెందిన ఊటుపల్లి యాదగిరి రోడ్డు సీసీ కెమెరాలు గ్రామంలో ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్క గ్రామంలోని ప్రధాన కూడళ్లు,బస్టాండ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.

# వర్షానికి ఇంటి పైన కూలిన బారి చెట్టు

**దోమ ఆగస్టు 07 (జనం సాక్షి) :** దోమ మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి అంజయ్య ఇంటి పైన బారి చెట్టు పడి ఇల్లు కూలిపోయింది. ఈ సంవత్సరం ఎండాకాలంలో అప్పు తీసుకుని ఇంటి పైన బండలు వేసుకొని తాడు పత్రి కట్టుకున్నానని కవర్ కప్పి నాలుగు నెలలకే ఇలా కూలి పోవడంతో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. కావున అధికారులు స్పందించి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలి

• సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.రామస్వామి



**చేవెళ్ల, ఆగస్టు (జనంసాక్షి):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే.రామస్వామి పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఆగస్టు 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్ లో జరుగుతున్నాయి. ఈ మహాసభ సందర్భంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే.రామస్వామి హాజరై పార్టీ నాయకులతో కలిసి గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభల విజయవంతానికి సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. సిపిఐ పార్టీ రాష్ట్ర మహాసభలలో ప్రజా సమస్యలు రాజకీయ సమస్యలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక విధానాలపై సమగ్రంగా చర్చ చేసి విధివిధానాలను రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ తో మావోయిస్టులను మొత్తం తుది ముట్టించడానికి కుట్ర చేస్తుందని 2026 మార్చి నాటికి మావోయిస్టులు లేని భారతదేశాన్ని చూస్తారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటనలు చేయడం బాధాకరమని ఆయన విమర్శించారు. కమ్యూనిజం ని తుడిచిపెట్టడం ఎవరి తరం కాదని అది ఒక సైదాంతిక సిద్ధాంతమని కమ్యూనిజం ప్రజల కష్టాల్లో నుండి పుట్టిందని దాన్ని చంపడం బిజెపి ఆర్ఎస్ఎస్ వాళ్లకు సాధ్యం కాదని తెలిపారు. ఈ మహాసభకు రంగారెడ్డి జిల్లా నుండి పార్టీ శ్రేణులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం ప్రభు లింగం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్ల సత్యనారాయణ, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు యం.సుధాకర్ గౌడ్, గీత పనివాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో రూ.78లక్షల అభివృద్ధి పనులు

• ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




**రాజేంద్రనగర్,ఆగస్టు7(జనంసాక్షి):** రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ సర్కిల్-11 పరిధిలోని రాజేంద్రనగర్ డివిజన్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పలు అభివృద్ధి పనులను రూ. 78లక్షల అంచనా వ్యయంతో స్థానిక కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ అభివృద్ధి పనుల్లో రాజేంద్రనగర్ డివిజన్,బుద్వేల్ వివిధ వార్డులలో రూ. 59.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, ప్యాచ్ వర్కు పనులకు శంకుస్థాపన చేశారు. బుద్వేల్ చింతల్ బస్తి లోని రూ.18 లక్షల అంచనా వ్యయం తో నిర్మిచనున్న డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.

## ఇండస్ వ్యాలీ స్కూల్‌లో రక్షాబంధన్

• నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనమందరం దేశానికి రక్ష



**కొడంగల్ ,ఆగస్టు 07 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ పరిధిలోని ఇండస్ వ్యాలీ స్కూల్ విద్యార్థులు రాఖీ పండుగ సందర్భంగా దేశీ పత్తిని ఉపయోగించి వివిధ ఆకారాలలో రాఖీలను తయారు చేశారు. మొదటగా పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలకు రాఖీలు కట్టి, తర్వాత విద్యార్థినీ విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటూ, నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనమందరం దేశానికి రక్ష అని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వృక్షో రక్షతి రక్షితః చెట్లను మనం రక్షిస్తే, అవి మనల్ని కాపాడుతాయి, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ సభ్యులు, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్దేశ్వర ఆలయంలో ప్రత్యేక
## పూజలు నిర్వహించిన గోవర్ధన్ రెడ్డి



**యాచారం, ఆగస్టు 7 (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని సిద్దేశ్వర ఆలయం లో బిఆర్ఎస్ మండల నాయకులు మాజీ ఉపసర్పంచ్ ముద్దెళ్ల గోవర్ధన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి తన సొంత ఖర్చులతో కలష బిందెను అందించారు. సిద్దేశ్వర స్వామి దయతో గ్రామ ప్రజలు అందరూ చల్లగా ఉండాలని గ్రామంలో పాడి పంటలు పండాలని వేడుకున్నానని తెలిపారు.

## పేదలకు అండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు

• ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్,ఆగస్టు7(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పేదింటి ఆడబిడ్డ తల్లిదండ్రులకు అండగా నిలుస్తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు గురువారం శంషాబాద్ మున్సిపాలిటీ మండలంలోని 48 మంది లబ్ధిదారులకు రూ.48,05,568 విలువ గల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ, పేదల ఆడపిల్లల వివాహాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఆర్థికంగా వెనుక బడిన పేదింటి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని, మరిన్ని నిరుపే దల కుటుంబాలకు ఈ పథకం అమలు అయ్యే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూదల వెంకటేష్ పాల్గొన్నారు.

## ఐటిఐ, ఏటీసీలో నేరుగా ప్రవేశాలు

**మర్పల్లి ఆగస్టు 07 (జనంసాక్షి):** ఐటీసీ, ఏటీసీ చదువుకోవాలని విద్యార్థులకు నేరుగా దరఖాస్తు చేసుకునే అవకాశం వచ్చిందని ఐటిఐ ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న ఐటిఐ కళాశాలలో నేరుగా దరఖాస్తు చేయ దానికి http://iti.telangana.gov.in వెబ్సైట్ సందర్శించండని, ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లేదా ఐటిఐ మర్పల్లిని నేరుగా సందర్శించవచ్చు అన్నారు. 1వ ఫేస్ 2 ఫేస్‌లో దరఖాస్తు చేసి సీటు రాని అభ్యర్థులకు ఇది మరో అద్భు త అవకాశమని అన్నారు. పదవ తరగతి పాస్ అయి, 14 సంవత్సరాల నిండున అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఉత్తీర్ణ లైన విద్యార్థులకు 100% ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఇతర వివరాలను తెలుసుకోవాలనుకుంటే ఈ నెంబర్లకు 85004 63608, 8500463686 ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన తెలిపారు.

## నిధుల మంజూరు కోసం కమిషనర్‌కి
## వినతి పత్రం అందజేసిన

• కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, ఆగస్టు 07 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డివిజన్ లోని వివిధ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణమునకు నిధుల కోసం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వి కర్ణన్ ని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర్ శివారు లో ఉండడం వలన కాలక్రమేనా నిత్యం అనేక నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, శివారు కాలనీలో ప్రజలు కనీస మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రాధాన్యత ఇవ్వాలని వారు కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## అజియో లక్సే ప్రివి క్యూరేటెడ్ కలెక్షన్ ప్రారంభం

**ఖైరతాబాద్ , ఆగస్ట్ 07 (జనంసాక్షి) :** డిఎస్ఆర్ గ్రూప్ మద్దతుగల లగ్జరీ రియల్ ఎస్టేట్ గమ్యం జూబ్లీహిల్స్‌లోనిద వరల్డ్ ఎక్స్పీరియన్స్ కేంద్రం లో గురువారం అజియో లక్సే ప్రివి క్యూరేటెడ్ కలెక్షన్ అందుబాటులోకి తీసుకువచ్చారు.ఫ్యాషన్ అభిమానుల కోసం ఇక్కడ సంస్కృతి, వాణిజ్యం క్యూరేటెడ్ జీవనశైలిని ప్రతిబింబించేలా ప్రత్యేకమై న అజియో లక్సే ప్రివి షోకేస్‌ను నిర్వహించింది. వీటిలో బొట్టెగా వెనెటా, వెర్సాస్, బ్యూటీ స్టూడియోలు, సెల్ఫ్ పోర్ట్రెయిట్, జిమ్మీ చూ, డిస్కార్డెడ్ 2, బెనెడెట్టా బ్రజ్జిచెస్, కల్ట్ గియా పామ్ ఏంజెల్స్-ఒకే రూఫ్ కింద ఇక్కడ ఏర్పాటు చేశారు.ద వరల్డ్ లో ఇది అర్థవంతమైన సహకారాలు, ఒక రకమైన అనుభవాల ద్వారా పట్టణ లగ్జరీని పునర్నిర్వచిం చటానికి ప్రసిద్ధి చెందింది.ఐకానిక్ ఆర్కిటెక్చర్, ఒక శక్తివంతమైన సెంట్రల్ ప్లాజా, కళ, ఫ్యాషన్, ఆహా రం, రూపకల్పన కోసం అంకితమైన మండలాలతో, ఈ స్థలం హస్తకళ, ఆవిష్క రణ, సంస్కృతిని జరు పుకునే డైనమిక్ కాన్వాస్‌గా పనిచేస్తుంది. అనుభ వజ్ఞుల న ఫ్యాషన్-క్యూరీ దుకాణదారుల కోసం, ఈ వెంట్ గ్లోబల్ స్టైల్‌లో అత్యుత్తమమైన కార్యక్రమం గా దీన్ని తీర్చిదిద్దారు.

## కేర్ స్పీచ్ క్లినిక్‌లో ఉచిత వినికిడి వైద్య శిబిరం

**ఉప్పల్ ఆగస్టు 07 (జనంసాక్షి):** హబ్సిగూడ స్ట్రీట్ నంబర్ 8లోని కేర్ స్పీచ్ అండ్ హియరింగ్ క్లినిక్లో ఈ నెల 10, 11 తేదీలలో ఉచిత వినికిడి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ దినేష్ తెలిపారు. గురువారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ప్రజలందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరం ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుంది.

## ఘనంగా బూదరపు నిశ్చయ రెడ్డి
## జన్మదిన వేడుకలు



**మోమిన్ పేట ఆగస్ట్ 7(జనంసాక్షి):** ఘనంగా బుధారపు నిశ్చయ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు గురువారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిశ్చయ రెడ్డి జన్మదినం సందర్భంగా పాఠ్య పుస్తకాలు పెన్నులు అంగన్వాడి విద్యార్థులకు నోట్ బుక్స్ లు పంపిణీ చేయడంజరిగింది మరియు మండల కేంద్రంలోని హెల్ప్ ఆల్ సొసైటీ హాస్టల్లో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి గ్రామం మాజీ ఉపసర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి నాయకులు మాణే య్య శ్రీనివాస్ గౌడ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రెడ్డి జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు నడిమి దొడ్డి శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ నాగేందర్ ఉపాధ్యాయులు వీరేశం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం కుంటలను తలపిస్తున్న రోడ్లు

• కబ్జాకి గురవుతున్న కల్వర్టులు
• తీవ్ర ఇబ్బంది పడుతున్న వాహనదారులు
• పట్టించుకోని అధికారులు



**మొయినాబాద్ ఆగస్ట్ 7(జనంసాక్షి):** మంగళవారం మండల పరిధి లోని పలు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి ప్రజలు అతలాకుతలమయ్యారు. భారీ వర్షానికి కుంటలను తలపిస్తున్న రోడ్లు, మొయి నాబాద్ మున్సిపల్ పరిధిలోని హిమా యత్ నగర్ గ్రామంలో భారీ వర్షం కురవడంతో జలమయమైన రహదారులు, తీవ్ర ఇబ్బందికి గురైన వాహనదారులు. మున్సిపల్ పరిధిలోని హిమాయత్ నగర్‌లో చిన్న వర్షానికి రహదారులన్నీ వర్షపు నీటితో నిండిపోతున్నాయి. చిలుకూరు బాలాజీ దేవాల యానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లుతూ కంపు కొడుతుంది. గ్రామస్తులు వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. అప్పట్లో ప్రధాన రహదారిపై వర్ష పు నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కల్వర్టులు ప్రస్తుతం కబ్జాకు గురికావడంతో వర్షపునీరు రోడ్డుపై నిలుస్తూ చెరువులను తలపిస్తున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర అక్కట్లు పడుతున్నారు. అధికారులు మాత్రం ఈ సమస్యను పట్టించుకోవడంలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాకు గురైతున్న కల్వట్లను గుర్తించి వర్షపు నీరు రోడ్డుపై నిలవకుండా ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎల్వీ ప్రసాద్ఐ ఇనిస్టిట్యూట్‌కు కార్నియల్ న్యూరోటైజేషన్‌లో గ్లోబల్ గుర్తింపు



**హైదరాబాద్ ఆగస్టు 07 (జనంసాక్షి) :** ఎల్వీ ప్రసాద్ఐ ఇనిస్టిట్యూట్ (ఎల్వీ పీఈఐ) ప్రపంచంలో కార్నియల్ న్యూరోటైజేషన్ శస్త్రచికిత్స నిర్వహించే కేంద్రాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ సంస్థ 2019 నుంచి 40 పైగా ఈ తరహా శస్త్రచికిత్సలు నిర్వహించింది. అత్యుత్తమ ఫలితాలు నమోదు చేసింది. ఈ విధానంలో న్యూరోట్రోఫిక్ కెరటిటిస్ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కొత్త ఆశలు కలిగించింది. ఈ వ్యాధికి గతంలో ఉపశమన చికిత్స మాత్రమే నిర్వ హించేవారు. 'కార్నియల్ న్యూరోటై జేషన్' ఒక ప్రత్యేకమైన మైక్రోసర్జికల్ టెక్నిక్. ఇది సహజంగా నరాల సరఫరా కోల్పోయిన కార్నియాకు (కంటిపొర) మళ్లీ అనుభూతిని కలిగించ డమే లక్ష్యంగా ఉంటుంది. కార్నియా అనుభూతి కోల్పోతే కంటికి ఇర్రిటే షన్, గాయం జరిగినా గుర్తించలేని స్థితి ఏర్పడుతుంది. దీంతో సహజ రక్షణ ప్రతి చర్యలను ప్రభావితం చేస్తుంది. పొలుసు పట్టడం, కన్నీళ్లు కారడం వంటి చర్యలు ప్రభావితం అవుతాయి.

ఈ అనుభూతి కోల్పోవడం అనేది పుట్టుకతో లోపం, గాయం, న్యూరోసర్జరీ తర్వా తనరాల డ్యామేజ్ వల్ల కలగవచ్చు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేశారు

- నేటికీ గ్రామాల్లో అభివృద్ధి మాత్రం కనిపించడం లేదు
- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం




**చేవెళ్ల, ఆగస్టు 07 (జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టినట్టు నుంచి అభివృద్ధిని విస్మరించి మాటలతో కాలక్షేపం చేస్తుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నమ్మించి మోసం చేస్తుందన్నారు అధికారం చేపట్టి 20 నెలలు గడిచిన నేటికీ గ్రామాల్లో అభివృద్ధి మాత్రం కనిపించడం లేదన్నారు. గ్రామాల్లో రోడ్లు పూర్తిగా ధ్వంసమై ప్రజలు వాహనదారులు ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో ఆలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న పార్టీకి ప్రభుత్వానికి ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి పెద్ద మొత్తంలోని కేంద్రం నుంచి నిధులు తెచ్చి అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్నారని చెప్పారు. శంకర్పల్లి నుంచి మోమిన్ పెట్, మన్నెగూడ నుంచి తాండూర్, నాగర్ కూడా నుంచి రాకంచెర్ల వరకు ఫోర్ లైన్ల రోడ్డు ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి చేవెళ్ల మీదుగా కొడంగల్ వెళ్లే సమయంలో చేవెళ్ల గుంతల రోడ్లను పరిశీలిం చాలన్నారు. అభివృద్ధి కోసం పూటకో పార్టీ మారుతున్న నేతలు చేవెళ్ల సొంత నియోజకవర్గం అభివృద్ధిపై సోయి లేదన్నారు. పార్టీలు మారిన నేతలు ప్రభుత్వ విప్ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా గత 12 సంవత్సరాలుగా ఏంచేశారో చర్చకు రావాలని సవాల్ విసిరారు. వీరు పార్టీలు మారింది కేవలం స్వార్థ రాజకీయాలు కుటుంబ పాలన పైరవీల కోసమే అని తెలిపారు. దమ్ము ంటే చేవెళ్ల అభివృద్ధిపై చర్చ కావాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, జి.వెంకట్ రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, డా.వైభవ్ రెడ్డి, గోటూరి శంకర్ గౌడ్, వెంకట్ రామ్‌రెడ్డి, శ్రీకాంత్, జయసింహారెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- బిఎన్ఆర్ ట్రస్ట్



**యాచారం ,ఆగస్టు 7 (జనంసాక్షి):** నందివనపర్తి గ్రామానికి అనుబంధ గ్రామమైన పిల్లిపల్లికి చెందిన ఉండేలా జంగమ్మ హఠాత్తుగా మృతి చెందడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని తన మానవత భావాన్ని చాటుతూ మృతురాలి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కొంగళ్ళ జోగిరెడ్డి, కంబాలపల్లి మల్ రెడ్డి , ముచ్చర్ల వెంకటరమణ, నుకం మహేందర్, పంది సుధాకర్, పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందచేసిన

**– కొలన్ హన్మంత్ రెడ్డి**



**నిజాంపేట్ ఆగస్టు 7(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వివిధ బస్తీల బీద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ.60,000/- , ముఖ్య మంత్రి సహాయనిధి (సీఎం ఆర్ఎఫ్) ని మంజూరు చేయించి గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాధితులు బౌరంపేట్ వాసులు - దుడ్డు నర్సింగ్ రావుకి- రూ.30,000/-, 126- డివిజన్ జగద్గిరిగుట్ట వాసులు సర్వే పల్లి పద్మకి రూ.60,000/-, బాచుపల్లి వాసులు పద్మజ డిక్కలకి రూ.60,000/- ,132 డివిజన్ సుచిత్ర వాసులకు నారెడ్ల మధుసూదన్ రెడ్డి కి రూ.60,000/- ,బాచుపల్లి వాసులు కమ్మని దామోదర్ కి రూ.20,000/- సీఎంఆర్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హను మంత్ రెడ్డి మాట్లా డుతూ అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనా రోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభు త్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవార్డులు అందుకున్న ఒగ్గు కళాకారులకు ఘన సన్మానం




**బొంరాస్ పేట, ఆగస్టు 7 (జనంసాక్షి):** మండల పరిధిలోని నాందార్ పూర్ గ్రామానికి చెందిన సందం రాములు,చిట్టెమ్మల కుమారులు ఇటీవల రవీంద్ర భారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఒగ్గు బీరప్ప అఖండ భారత కళా రత్న అవార్డు, ఒగ్గు శివ పద్మజ్యోతి అవార్డు అందుకున్నారు.గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి మల్లికార్జున్ పంచాయతీ కార్యదర్శి శోభారాణి తో కలిసి అన్నదమ్ములను శాలువాతో ఘనంగా సన్మానించారు.గ్రామానికి చెందిన ఇద్దరూ అవార్డులు అందుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.తన శిష్యులు అవార్డులు అందుకున్నారన్న విషయం తెలుసుకున్న చిన్నతనంలో విద్య నేర్పిన ఉపాధ్యాయురాలు శ్రీప్రియ వారిని అభినందించి శాలువాతో సన్మానించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సహజంగా గురువులను శిష్యులు సన్మానించడం చూసాం కానీ శిష్యులను గురువులు సన్మానించే స్థాయికి ఎదగడం సంతోషంగా ఉందని మరెన్నో మున్ముందు ఇలాంటి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె ఇల్లు వస్తుంది అనుకున్న కానీ నిరు పేద నైనా నాకు ఏది ఇందిరమ్మ ఇల్లు



**మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 07 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో ఇండ్లు ఉన్నవారికి ఇల్లు ఇచ్చారు.ఇల్లు లేని వారు కనబ డలేదా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇల్లు లేని వారికి ఇండ్లు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకం తీసుకురావడం జరిగింది. కానీ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చిలుకూరు గ్రామంలో మాత్రం ఇష్టానుసారంగా ఇండ్లు బిల్డింగులు ఉన్నవారికే అధికారులు ఇందిరమ్మ ఇళ్లను ఇస్తున్నారని గ్రామస్తులు మండిపడుతున్నారు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారులకు పేదప్రజ గ్రామంలో ఇల్లు లేని వృద్దులు ఇల్లు లేని వారు కనబడ లేదా...? కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం వస్తే అందరికీ న్యాయం జరుగు తుందని అనుకున్నాము కానీ అంతా గందర గోళంగా ఉంది. మాకు న్యాయం జరగడం లేదు. ఇండ్లు ఉన్న వారికి ఇల్లు ఇచ్చి ఇల్లు లేని వారు కనబడలేదా అధికారులు వచ్చి ఇంటికి కావలసిన డీటెయిల్స్ తీసుకొని వెళ్లారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లు కూలిపోవడంతో వృద్ధురాలు అధి కారుల దగ్గరికి వెళ్లి అప్లికేషన్ కూడా పెట్టుకోవడం జరిగింది. అయినా ఇప్పటివరకు ఎవ్వరు వచ్చి నా బాధ పట్టించుకున్న నాథుడు లేడు. ఇప్పటికైనా మీ మీడియా ద్వారా నైనా అధికారులకు వచ్చి నాకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బాధితు రాలు విజయమ్మ ప్రభుత్వాన్ని కోరారు..



## తోబుట్టువుల వలే మొక్కలను మనం కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యం

- ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి



**బొంరాస్ పేట,ఆగస్టు 7 (జనంసాక్షి):** తోబుట్టువుల వలె మొక్కలను మనం కాపాడుకోవడంలోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని ఏర్పుమళ్ళ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరెడ్డి అన్నారు.గురువారం పాఠశాల ఆవరణంలో ముందస్తు రక్షాబంధన్ వేల ఉపాధ్యాయులు వినూత్న ప్రయత్నంలో భాగంగా చెట్లకు విద్యార్థులతో కలిసి రాఖీలు కట్టి వాటిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. హరితహారం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. మానవ మనుగడకు మొక్కలే కీలకమని ప్రాణవాయువుతో పాటు ఆహారంలోని ప్రతిదీ మొక్కలతోనే అని చెట్లు లేకపోతే మానవ మనుగడ లేదని, భూతాపం, అతివృష్టి,అనావృష్టిలకు కారణం విచ్చలవిడిగా అడవులను నరికి వేయడమేనన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కిషన్ ,జ్యోతి, సర్దార్ తదితరులు ఉన్నారు.